Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము
# THE ANDHRA PRADESH GAZETTE
## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

**No. 32] AMARAVATI, WEDNESDAY, NOVEMBER 29, 2017.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 29th November, 2017.

**L. A. BILL No. 32 of 2017**

**A BILL FURTHER TO AMEND THE RIGHT TO FAIR COMPENSATION AND TRANSPARENCY IN LAND ACQUISITION, REHABILITATION AND RESETTLEMENT ACT, 2013 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2017. Short title and commencement.

(2) The Act shall be deemed to have come into effect on 1st January, 2014.

(3) The provisions of this Amendment Act shall have effect notwithstanding anything contained in any law or judgment or order of any Court or authority, without affecting the vested rights.

**2.** In the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (hereinafter referred to as the principal Act), in its application to the State of Andhra Pradesh in section 2, in sub-section (2), after the second proviso, the following proviso shall be added, namely:- Amendment to section 2. Act 30 of 2013.

"Provided also that the acquisition of land for the projects listed in section 10A and the purposes specified therein shall be exempted from the provisions of the first proviso to this sub-section".

Insertion of new Chapter III A.

**3.** In the Principal Act, after Chapter III, the following new Chapter shall be inserted, namely:-

**"CHAPTER III A**
**PROVISIONS OF CHAPTER II AND CHAPTER III NOT TO APPLY TO CERTAIN PROJECTS**

Power of State Government to exempt certain projects.

**10A.** The State Government may, in the public interest, by notification in the Andhra Pradesh Gazette, exempt any of the following projects from the application of the provisions of Chapter II and Chapter III of this Act, namely: -

(a) such projects vital to national security or defence of India and every part thereof, including preparation for defence or defence produetion.

(b) rural infrastructure including electrification;

(c) affordable housing and housing for the poor people;

(d) industrial corridors set up by the State Government and its undertakings (in which case the land shall be acquired up to one kilometer on both sides of designated railway lines or roads for such industrial corridor); and

(e) infrastructure projects, including projects under public-private partnership where the ownership of the land continues to vest with the Government:

Provided that the State Government shall, before the issue of notification, ensure the extent of land for the proposed acquisition keeping in view the minimum land required for such project.".

Insertion of new section 23A.

**4.** In the Principal Act, after section 23, the following section shall be inserted, namely:-

"Award of Collector without enquiry in case of agreement of interested persons:-

**23A.** (1) Notwithstanding anything contained in section 23, if at any stage of the proceedings, the Collector is satisfied that all the persons interested in the land who appeared before him have agreed in writing on the matters to be included in the award of the Collector in the form prescribed,

he may, without making further enquiry, make an award according to the terms of such agreement.

(2) The determination of compensation for any land under sub-section (1) shall not in any way affect the determination of compensation in respect of other lands in the same locality or elsewhere in accordance with the other provisions of this Act.

(3) Notwithstanding anything contained in the Registration Act, 1908, no agreement made under sub-section (1) shall be liable to registration under that Act." Act 16 of 1908.

5. In the Principal Act, in section 24, in sub-section (2),- Amendment of section 24.

(1) in the existing proviso, for the phrase "where an award has been made" the phrase "where the said award has been made 5 years or more prior to the commencement of this Act" shall be substituted;

(2) after the existing proviso, the following proviso shall be added, namely:-

"Provided further that in computing the period referred to in this sub-section, any period or periods during which the proceedings for acquisition of the land were held up on account of any order, stay, suspension or injunction issued by any Court or the period specified in the award of a Tribunal for taking possession or such period where possession has been taken but the compensation is lying deposited in a Court or in any designated account maintained for this purpose, shall be excluded.".

6. In the Principal Act, after Chapter-IV, the following new Chapter IV-A shall be inserted, namely:- Insertion of Chapter IV-A.

## CHAPTER IV-A

## Voluntary acquisition of land

"Acquisition of land by the State Government by entering into agreement.

30 A. (1) Notwithstanding anything contained in the Principal Act, or any other law, whenever it appears to the State Government that the land is needed in any area for any public purpose, the State Government or its Authorized Officer will enter into an agreement with the willing land owner to sell the land in favour of the State for the matters specified therein a prescribed form.

(2) The State Government or its Authorized Officer shall pass an order in terms of agreement under sub-section (1) for acquisition, and the substance of the order shall be notified in the Gazette. On such publication of notification, the title, ownership and all interests of the land owner who enters into agreements, shall vest with the State, free from all encumbrances.

(3) Notwithstanding anything contained in the Registration Act, 1908, no agreement entered under sub-section (1) shall be liable to registration under that Act.

(4) If any family, other than the family of the land owner who entered into an agreement, is affected by the acquisition of land under this section, the State Government shall pay a lumpsum amount towards rehabilitation and resettlement, if any, as prescribed in the rules framed hereunder:

Provided that no agreement or the lumpsum amount towards rehabilitation and resettlement as may be prescribed, shall be abnormally at variance to the disadvantage of the land owners.".

Insertion of new section 31A.

7. In the principal Act, after section 31, the following section shall be inserted, namely:-

"Payment of Lump sum amount by State Government.

31 A. Notwithstanding anything contained in this Act, whenever the land is to be acquired for any projects as notified in section 10A, it shall be competent for the State Government to pay such lumpsum amount as may be prescribed in the rules in lieu of Rehabilitation and Resettlement:

Provided that the payment of such lumpsum amount in lieu of Rehabilitation and Resettlement as may be prescribed, shall not be abnormally at variance to the disadvantage of the affected families.".

Insertion of new section 33 A.

**8.** In the principal Act, after section 33, the following new section 33A shall be inserted, namely:-

"Recovery of the amount wrongfully paid.

33A. Notwithstanding anything contained in any other law, the authority in a reference under section 64 or the High Court in appeal under section 74, or any other authority in any legal proceedings find that the money has been wrongfully paid to any person under this Act,

the State Government or its authorized person or Collector shall recover the same as arrears of land revenue.".

Amendment of section 46.

9. In the principal Act, in section 46, in sub-section (6), in the Explanation, in clause (b), the words any person other than shall be omitted.

Substitution of section 87.

**10.** In the principal Act, for section 87, along with the marginal heading the following section shall be substituted, namely:-

"Offences by Government officials.

87. Where any offence under this Act has been committed by any person who is or was employed in the Central Government or the State Government, as the case may be, at the time of commission of such alleged offence, the Court shall take cognizance of such offence provided the procedure laid down in section 197 of the Code of Criminal Procedure, 1973 is followed.".

Act 2 of 1974

Amendment of section 101.

11. In the principal Act, in section 101, for the words "a period of five years", the words "a period specified for setting up of any project or for five years, whichever is later," shall be substituted.

Amendment of section 109

12. In the principal Act, in section 109, in sub-section (2), after clause (u) the following clause shall be added, namely:-

"(v) to give effect to the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Act, 2017."

## STATEMENT OF OBJECTS AND REASONS

The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Re-settlement Act, 2013 (Central Act, No.30 of 2013) was enacted to provide for Land Acquisition in a transparent manner, and just and fair compensation to the land loosers/ affected families whose lands have been acquired or proposed to be acquired, including the acquisition of lands required for important National Projects, Industries purpose and other public purposes etc.,

While the Act contains certain innovative features like Social Impact Assessment and Food Security, Higher Compensation and Rehabilitation and Resettlement award along with Land Acquisition award etc., and to check in- discriminatory acquisition of land of farmers and to provide proper rehabilitation to affected families, at the same time, the process of land acquisition specially for projects requiring early completion in view of strategic importance for development has become lengthy and time consuming.

The State of Andhra Pradesh aims to grow at a very fast rate. For this purpose, with the help of Government of India, various mega projects in the sectors of infrastructure, communications, constructions of National High ways, New Railway Lines, Port facilities etc., have been sanctioned. All these projects require that the land be made available immediately, otherwise there will be high escalation in the costs and also the benefits of development will be delayed considerably harming the interest of the general public.

However, the State of Andhra Pradesh has faced difficulties in acquiring land under Act, No.30 of 2013. In order to facilitate land acquisition for various developmental projects in the State of Andhra Pradesh, it is necessary to make certain benefits to the owners of the land and the affected families. Accordingly, to achieve the said purpose, it is necessary to amend Act, 30 of 2013 for the State of Andhra Pradesh.

Simultaneously, the LA Bill No. 13 of 2017 i.e., the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017 as passed by the State Legislature on 28.03.2017 and 30.03.2017 which has been reserved by the Governor on the 28$^{th}$ April, 2017 for the consideration and assent of the Hon'ble President of India has been withdrawn from the Government of India and a fresh Bill as stated above has been prepared.

The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Re-settlement (Andhra Pradesh Amendment) Bill 2017, inter alia seeks to;

(a) Exempt certain projects vital to national security, defence, irrigation and other projects from the requirement of Chapter-II of Act 30 of 2013.

(b) Enable the Collector to pass an award for acquiring the land after taking consent of the interested person without making an enquiry;

(c) Exclude the period during which land acquisition proceedings were held up on account of any proceeding of the Court from computing the period specified in Section 24(2).

(d) Enable the State Government to acquire the land for any public purpose by entering into an agreement;

(e) Enable the State Government to acquire the land specified for projects by paying lump sum amount in lieu of rehabilitation and resettlement.

This Bill seeks to give effect to the aforesaid objects.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
(REVENUE, REGISTRATION & STAMPS).

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1,3,4,7 and 8 of the Bill authorize the Government to issue notification or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act and such rules so made or notifications issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the State Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
(REVENUE, REGISTRATION & STAMPS).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017, after it is passed by both the Houses of the State Legislature may be reserved by the Governor for the consideration and assent of the President, under article 254 (2) of the Constitution of India.

**K.E.KRISHNA MURTHY**
DEPUTY CHIEF MINISTER
(REVENUE, REGISTRATION & STAMPS).

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2017, నవంబరు 29వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2017 లోని 32వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు చట్టము, 2013ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును; సంగ్రహనామము, మరియు ప్రారంభము.

(2) ఈ చట్టము 2014 జనవరి 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించవలెను.

(3) ఏదేని శాసనము లేదా ఏదేని న్యాయస్థానము లేదా ప్రాధికార సంస్థ యొక్క తీర్పు లేదా ఉత్తరువులో ఏమున్నప్పటికినీ నిహితపరచబడిన హక్కులకు భంగము లేకుండా ఈ సవరణ చట్టము యొక్క నిబంధనలు ప్రభావము కలిగి యుండును.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టము అని పేర్కొనబడు) భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు చట్టము, 2013 యొక్క 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని రెండవ వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా :- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2013లోని 30వ చట్టము.

"అంతేకాక 10ఏ పరిచ్ఛేదములోని జాబితాలో పేర్కొనిన ప్రాజెక్టుల మరియు దాని క్రింద నిర్దిష్టపరచబడిన ప్రయోజనముల కొరకైన భూసేకరణను ఈ ఉపపరిచ్ఛేదములో గల మొదటి వినాయింపు యొక్క నిబంధనల నుండి మినహాయించవలెను.".

3. ప్రధాన చట్టములోని అధ్యాయము 3 తరువాత ఈ క్రింది క్రొత్త అధ్యాయమును చొప్పించవలెను. కొత్త అధ్యాయము - 3ఏను చొప్పించుట.

"అధ్యాయము-3 ఏ.

అధ్యాయము 2 మరియు అధ్యాయము 3 లోని నిబంధనలు కొన్ని ప్రాజెక్టులకు వర్తించవు.

కొన్ని ప్రాజెక్టులను మినహాయించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారము.

10ఏ. రాష్ట్ర ప్రభుత్వము, ప్రజా హితము దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా, ఈ చట్టము యొక్క అధ్యాయము-2 మరియు అధ్యాయము-3లోని నిబంధనల వర్తింపు నుండి ఈ క్రింది ఏవేని ప్రాజెక్టులను మినహాయించ వచ్చును, అవేవనగా,-

(ఎ) సైనిక వ్యవస్థ యొక్క తయారీ లేదా సైనిక వ్యవస్థ ఉత్పత్తితో సహా జాతీయ భద్రత లేదా భారత దేశ రక్షణ మరియు దాని యొక్క ప్రతి భాగము కొరకు ప్రాణాధారమైన ప్రాజెక్టులు;

(బి) విద్యుద్దీకరణతో సహా గ్రామీణ మౌలిక సదుపాయములు;

(సి) అందుబాటులో గృహ నిర్మాణము మరియు పేద ప్రజల గృహ నిర్మాణము;

(డి) రాష్ట్ర ప్రభుత్వము మరియు వాటి అధీన సంస్థలచే రూపొందించబడు పారిశ్రామిక కారిడార్లు (పేరు గల రైల్వే లైనులు లేదా రోడ్లకు రెండు వైపుల నిర్దిష్టపరచిన ప్రాజెక్టుల కొరకు ఒక కిలో మీటరు వరకు భూమి సేకరించబడినపుడు); మరియు

(ఇ) భూ యాజమాన్యము ప్రభుత్వములో నిహితమై కొనసాగుతున్న యెడల పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యము క్రింది ప్రాజెక్టులతో సహా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు:

అయితే, రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన జారీచేయుటకు ముందు అట్టి ప్రాజెక్టు కొరకు అవసరమైన కనీస భూమిని దృష్టిలో వుంచుకొని ఆమేరకు ప్రతిపాదిత భూసేకరణ చేయునట్లు చూడవలెను.".

క్రొత్త పరిచ్ఛేదము 23ఏ ను చొప్పించుట.

4. ప్రధాన చట్టపు 23వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"హితము కలిగిన వ్యక్తుల యొక్క కరారు విషయంలో విచారణ లేకుండా కలెక్టరు తీర్పు.

23ఏ. (1) 23వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికినీ, ప్రొసీడింగుల యొక్క ఏ దశలోనైననూ, భూమిలో హితమును కలిగి ఉండి తన సమక్షములో హాజరైన వ్యక్తులందరూ విహితపరచిన రీతిలో వ్రాతపూర్వకముగా అంగీకరించినారని కలెక్టరు సంతృప్తి చెందిన యెడల, ఆయన, ఎటువంటి తదుపరి విచారణ జరుపకుండానే అట్టి కరారు యొక్క నిబంధనల ననుసరించి తీర్పును ఇవ్వవచ్చును.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింది ఏదేని భూమి కొరకైన పరిహారము యొక్క నిర్ధారణ, ఈ చట్టము యొక్క ఇతర నిబంధనల ననుసరించి అదే ప్రదేశము లేదా మరో చోటులోని ఇతర భూములకు సంబంధించిన పరిహారము యొక్క నిర్ధారణకు భంగము కలిగించదు.

1908లోని 16వ చట్టము.

(3) రిజిస్ట్రీకరణ చట్టము, 1908లో ఏమున్నప్పటికినీ, ఉపపరిచ్ఛేదం (1) క్రింద చేయబడిన కరారు ఆ చట్టము క్రింద రిజిస్ట్రీకరణ చేయబడదు.".

24వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు 24వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2)లో,

(1) ప్రస్తుతమున్న వినాయింపులోని "తీర్పు చేయబడినపుడు" అను పద సముదాయమునకు బదులుగా "ఈ చట్టము యొక్క ప్రారంభమునకు 5 సంవత్సరములు లేక అంత కంటే ముందుగా సదరు తీర్పు చేయబడినపుడు" అను పద సముదాయమును ఉంచవలెను;

(2) ప్రస్తుతమున్న వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అయితే ఇంకనూ, ఈ ఉపపరిచ్ఛేదములో నిర్దేశించిన కాలావధిని లెక్కించుటలో, భూసేకరణ కొరకైన ప్రొసీడింగులు, ఏదేని న్యాయస్థానముచే జారీ చేయబడిన ఏదేని ఉత్తరువు, నిలుపుదల, తొలగింపు లేదా నిషేధాజ్ఞ వలన నిలిచిపోయిన లేదా స్వాధీనం చేసుకొనుట కొరకు ఏదేని ట్రిబ్యునలు యొక్క తీర్పులో నిర్దిష్టపరచిన కాలావధిని లేదా స్వాధీన పరచుకొనబడి, అయితే ఈ ప్రయోజనము కొరకు పరిహారము నిర్వహించబడు నిర్దిష్ట ఖాతా లేదా న్యాయస్థానములో డిపాజిటుగా ఉండిన కాలావధిని లేదా కాలావధులను మినహాయించవలెను;

6. ప్రధాన చట్టంలోని అధ్యాయము-4 తరువాత, ఈ క్రింది కొత్త అధ్యాయము - 4ఏను చొప్పించవలెను, అదేదనగా :- అధ్యాయము 4ఏను చొప్పించుట.

**"అధ్యాయము-4 ఏ.**

**భూమి యొక్క స్వచ్ఛంద సేకరణ**

కరారు చేసుకొనుట ద్వారా రాష్ట్ర ప్రభుత్వముచే భూసేకరణ, భూమి యొక్క స్వచ్ఛంద సేకరణ.

30ఎ. (1) ప్రధాన చట్టము లేదా ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, ఏదేని ప్రజా ప్రయోజనము కొరకు ఏదేని ప్రాంతములో భూమి ఆవశ్యకత ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వము భావించినచో, రాష్ట్ర ప్రభుత్వము లేదా దాని ప్రాధీకృతుడైన అధికారి, రాష్ట్ర ప్రభుత్వము తరఫున భూమిని అమ్ముటకైన భూ యజమాని సమ్మతితో దానిలో నిర్దిష్టపరచిన విషయముల కొరకు విహిత పరచబడిన ప్రరూపములో కరారును చేసుకొనవలెను.

(2) రాష్ట్ర ప్రభుత్వము లేదా దాని ప్రాధీకృతుడైన అధికారి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద సేకరణ కొరకైన కరారు ప్రకారము ఒక ఉత్తరువును జారీ చేయవలెను మరియు ఉత్తరువు యొక్క సారమును గెజెటులో అధిసూచింపజేయవలెను. అట్టి అధిసూచన ప్రచురితమైన మీదట కరారు చేసుకొనిన భూ యజమాని యొక్క హక్కు పత్రము, యాజమాన్యత్వము మరియు హితములన్నియు, ఋణాధిభారముల నుండి విడుదలై రాష్ట్రము నందు నిహితమగును.

(3) రిజిస్ట్రీకరణ చట్టము, 1908లో ఏమున్నప్పటికినీ, ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన కరారు, ఆ చట్టము, క్రింద రిజిస్ట్రీకరణ చేయబడదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింది భూసేకరణచే, కరారును చేసుకొనిన భూ యజమాని యొక్క కుటుంబము కానట్టి ఇతర కుటుంబము ప్రభావితమైనచో, దాని క్రింద చేయబడిన నియమములలో నిర్దిష్టపరచినట్లుగా, రాష్ట్ర ప్రభుత్వము, పునరావాసము మరియు పునః పరిష్కారముగా ఏక మొత్తమును చెల్లించవలెను.

అయితే, పునరావాసము మరియు పునఃపరిష్కారము కొరకు విహితపరచబడు విధముగా భూ యజమానులకు విపరీతంగా నష్టాన్ని కలిగించే కరారు లేదా ఏక మొత్తము ఏదీ ఉండదు.".

7. ప్రధాన చట్టపు 31వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,- క్రొత్త పరిచ్ఛేదము 31ఏ ను చొప్పించుట.

"రాష్ట్ర ప్రభుత్వము ద్వారా ఏక మొత్తము చెల్లింపు.

31ఏ. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ, పునరావాసము మరియు పునఃపరిష్కార మూల్యము యొక్క స్థానములో 10ఏ పరిచ్ఛేదములో అధిసూచించబడినట్లుగా ఏవేని ప్రాజెక్టుల కొరకు ఎప్పుడైనను భూమిని సేకరించవలసియున్నపుడు, నియమములలో విహితపరచబడునట్టి ఏక మొత్తమును ప్రభావితమైన కుటుంబాలకు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు సమర్థతయుండును.:

అయితే, పునరావాసము మరియు పునఃపరిష్కారము స్థానే విహితపరచబడునట్టి రీతిలో అట్టి ఏక మొత్తము చెల్లింపు, వ్యధిత కుటుంబాలకు విపరీతంగా నష్టాన్ని కలిగించే విధంగా ఉండదు".

క్రొత్త పరిచ్ఛేదము 33ఏ ను చొప్పించుట.

8. ప్రధాన చట్టపు 33వ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది క్రొత్త పరిచ్ఛేదము 33ఏను చొప్పించవలెను, అదేదనగా,-

"దోషయుతముగా చేసిన చెల్లింపు మొత్తము యొక్క వసూలు.

33ఏ. ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ, 64వ పరిచ్ఛేదములో నిర్దేశించిన ప్రాధికార సంస్థ లేదా 74వ పరిచ్ఛేదము క్రింది అపీలులో ఉన్నత న్యాయస్థానము లేదా ఏదేని న్యాయిక ప్రొసీడింగులలో ఎవరేని ఇతర ప్రాధికారి, ఎవరేని వ్యక్తికి ఈ చట్టము క్రింద దోషయుతముగా దబ్బు చెల్లించినట్లుగా కనుగొనబడినపుడు, దానిని రాష్ట్ర ప్రభుత్వము లేదా దాని ప్రాధీకృతుడైన వ్యక్తి లేదా కలెక్టరు భూమి శిస్తు మాదిరిగా తిరిగి వసూలు చేయవలెను.".

46వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టము యొక్క 46వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6)లోని, విశదీకరణలో, ఖండము (బి)లో, "కానట్టి ఎవరేని ఇతర వ్యక్తి" అను పదములను వదలివేయవలెను.

87వ పరిచ్ఛేదమునకు ఉంచుట.

10. ప్రధాన చట్టములోని 87వ పరిచ్ఛేదములోని మార్జిన్ శీర్షికతో సహా దానికి బదులుగా, ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా,-

"ప్రభుత్వాధికారులచే అపరాధములు.

87. ఈ చట్టము క్రింది ఏదేని అపరాధము జరిగినపుడు, అట్టి అపరాధము కేంద్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వములో ఉద్యోగిగా ఉన్న లేదా సందర్భానుసారముగా ఉండియుండిన ఎవరేని వ్యక్తిచే జరిగినదని ఆరోపించబడినపుడు, న్యాయస్థానము అట్టి అపరాధము యొక్క న్యాయ విచారణ చేయుటలో క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 197వ పరిచ్ఛేదములో నిబంధించబడిన ప్రక్రియను అనుసరించవలెను.".

1974లోని 2వ చట్టము.

101వ పరిచ్ఛేదమునకు సవరణ.

11. ప్రధాన చట్టములోని 101వ పరిచ్ఛేదములో, "ఐదు సంవత్సరముల కాలావధి" అను పదములకు బదులుగా "ఏదేని ప్రాజెక్టును ఏర్పాటు చేయుటకు నిర్దిష్టపరచిన కాలావధి లేదా ఐదు సంవత్సరాల కాలావధికి, వీటిలో ఏది తరువాత అయితే అది" అను పదములను ఉంచవలెను.

109వ పరిచ్ఛేదమునకు సవరణ

12. ప్రధాన చట్టము యొక్క 109వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లోని ఖండము (యు) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను.

"(వి) భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు, (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2017ను అమలు పరచుటకు.".

## ఉద్దేశాలు – కారణాలు

ముఖ్యమైన జాతీయ ప్రాజెక్టులు, పరిశ్రమల ప్రయోజనము మరియు ఇతర ప్రజా హితములు మొదలైన వాటి కొరకు అవసరమైన భూసేకరణతో సహా భూములు సేకరించబడిన లేదా సేకరించుటకు ప్రతిపాదించబడిన భూసేకరణలో భూములు కోల్పోయిన/వ్యధిత కుటుంబాల వారికి తగిన మరియు న్యాయమైన నష్ట పరిహారమును చెల్లించడానికిని, సదరు భూసేకరణ పారదర్శకముగా జరగడానికి, పునరావాసము మరియు పునఃపరిష్కార చట్టము, 2013 (2013లోని 30వ కేంద్ర చట్టము)ను చేయడం జరిగింది.

రైతుల భూములను విచక్షణారహితంగా సేకరించడాన్ని నిరోధించి, నష్టానికి గురైన కుటుంబాలకు తగిన నష్టపరిహారాన్ని అందించడానికై సామాజిక ప్రభావ మదింపు మరియు ఆహార భద్రత, అధిక నష్టపరిహారం మరియు పునరావాసకల్పన, మరియు భూసేకరణ అవార్డుతో పాటు పునర్ నిర్ధారణ అవార్డు వంటి కొన్ని వినూత్న లక్షణాలను చట్టం కలిగియుండగా, అదే సమయంలో అభివృద్ధి కొరకు వ్యూహాత్మక ప్రాధాన్యత దృష్ట్యా, ప్రత్యేకించి త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉన్నట్టి ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ సుదీర్ఘమయినది గానూ మరియు కాలాహరణమైనది గానూ పరిణమించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత వేగంగా వృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది. దీని నిమిత్తం, భారత ప్రభుత్వ సహాయంతో మౌలిక సదుపాయాలు, ప్రసారాలు, జాతీయ ప్రధాన రహదారుల నిర్మాణం, కొత్త రైల్వే లైనులు, ఓడరేవు సదుపాయాలు మొదలైన రంగాలలో అనేక మెగా ప్రాజెక్టులను మంజూరు చేయడమైనది. ఈ ప్రాజెక్టులన్నింటికి అవసరమయిన భూమిని వెంటనే లభ్యంగా ఉంచాలి. లేనట్లైతే, ఖర్చులు పెరిగిపోతాయి. అభివృద్ధి ప్రయోజనాలకు కూడా గణనీయమైన జాప్యం కలుగుతుంది. సాధారణ ప్రజా ప్రయోజనాలకు హాని వాటిల్లుతుంది.

అయినప్పటికీ, 2013లోని 30వ చట్టము క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భూసేకరణలో ఇబ్బందులను ఎదుర్కొన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కొరకైన భూసేకరణకు వీలుగా భూ యజమానులు మరియు ప్రభావిత కుటుంబాల యొక్క ప్రయోజనాలకు భంగము కలుగకుండా భూసేకరణ కొరకైన ప్రక్రియకు కొన్ని సవరణలను చేయవలసిన అవసరం ఉంది. తదనుసారంగా, సదరు ప్రయోజనాల కోసం 2013లోని 30వ చట్టమును సవరించాల్సిన ఆవశ్యకత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఉన్నది.

ఏకకాలంలో, 2017లోని 13వ శాసనసభ బిల్లు, అనగా భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారము (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2017 రాష్ట్ర శాసనమండలిచే 28.03.2017 మరియు 30.03.2017 తేదీలలో ఆమోదించిన విధంగా గౌరవనీయ భారత రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము గవర్నరుచే 2017 ఏప్రిల్, 28వ తేదీన ప్రత్యేకించబడినది. అది కేంద్ర ప్రభుత్వము నుండి తిరిగి వచ్చినందున పైన పేర్కొనబడిన విధంగా తాజాగా బిల్లును తయారు చేయడం జరిగింది.

ఇతర విషయములతో పాటుగా భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2017 ఈ క్రింది వాటికై ఉద్దేశించబడింది,-

(ఎ) 2013లోని 30వ చట్టము యొక్క అధ్యాయము-2 లోని ఆవశ్యకతల నుండి జాతీయ భద్రత, సైనిక వ్యవస్థ, సాగు నీటి పారుదల మరియు ఇతర ప్రాణాధారమైన కొన్ని ప్రాజెక్టులను మినహాయించుట;

(బి) హితము కలిగిన వ్యక్తి యొక్క సమ్మతి తీసుకున్న తరువాత, భూసేకరణ కొరకు విచారణ చేయకుండానే తీర్పును జారీ చేయుటకు కలెక్టరుకు వీలు కల్పించుట;

(సి) న్యాయస్థానము యొక్క ఏదేని ప్రొసీడింగు వలన భూసేకరణ నిలిచిపోయినట్టి కాలావధిని, 24(2)వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన లెక్కించుటకైన కాలావధి నుండి మినహాయించుట;

(డి) కరారు చేసుకొనడం ద్వారా ఏదేని ప్రజాప్రయోజనం కొరకు భూమిని సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు వీలు కల్పించుట;

(ఇ) పునరావాసము మరియు పునఃపరిష్కారం స్థానంలో ఏక మొత్తమును చెల్లించుట ద్వారా నిర్దిష్టపరచబడిన ప్రాజెక్టులకైన భూమిని సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వమునకు వీలు కల్పించుట.

ఈ బిల్లు పైన పేర్కొనిన లక్ష్యములను అమలు పరచుటకు ఉద్దేశించినది.

కె.ఇ. కృష్ణమూర్తి,
ఉపముఖ్యమంత్రి,
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించిన వివరణ.

బిల్లులోని ఖండములు 1,3,4,7 మరియు 8లలో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు లేదా నియమములు చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. అట్లు చేయబడిన నియమములు లేక జారీ చేయబడిన అధిసూచనలన్నియు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించబడినవి.

కె. ఇ. కృష్ణమూర్తి,
ఉపముఖ్యమంత్రి,
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

భూసేకరణ, పునరావాసము మరియు పునఃపరిష్కారములో న్యాయమైన పరిహారము మరియు పారదర్శకతకైన హక్కు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు, భారత సంవిధానము యొక్క 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము ప్రత్యేకించవలెను.

కె. ఇ. కృష్ణమూర్తి,
ఉపముఖ్యమంత్రి,
రెవెన్యూ, రిజిస్ట్రేషను మరియు స్టాంపుల శాఖ మంత్రి.

ఎం. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati